# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక


సంపుటి : 01 సంచిక : 483 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్,బుధవారం.08.10.2025 పేజీలు :6 వెల : రూ.4

**రిపోర్టర్లు కావలెను**

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను


ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

**నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి**




## ఆర్టీఐ కొత్త లోగోను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ కమిషన్ బృందం భేటీ
జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వక సమావేశం
20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా కార్యక్రమం




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7

తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్టీఐ) కమిషన్‌కు కొత్త లోగో వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ నూతన లోగోను ఆవిష్కరించారు. 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ బృందం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలోని బృందం హాజరైంది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. సీఎంను కలిసిన వారిలో కొత్తగా నియమితులైన కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహిసినా పర్వీన్, దేశాల భూపాల్, మెర్ల వైష్ణవి ఉన్నారు. కాగా, రాష్ట్రంలో సమాచార హక్కు కమిషన్‌లో చాలాకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవలే భర్తీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు కొత్త కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ల బృందం ముఖ్యమంత్రిని కలవడ

## పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క





హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7

కొమరం భీం వర్ధంతినీ అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చాము రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నాము కొమరం భీం పోరాటం ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా ఆడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారు జల్ జంగల్ జమీన్ పైబాధాకరం ఆదివాసులకు ఉండాలని పోరాటం చేశారు వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ , తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారు కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యింది రాజ్యాంగంలో ఈశాన్య రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారు మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5 ను రాజ్యాంగంలో చేర్చారు ఐటీడీఏ లో ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉంది ఆదివాసీల అభివృద్ధి తోనే కొమరం భీమా ఆశయాలు నెరవేరుతాయి గిరిజన ఆదివాసిల అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోంది గిరిజన ప్రాంతాల్లో రేవంత్ రెడ్డి, ఆదివాసి గిరిజనులకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారు సోనియా గాంధీ నాయకత్వంలో ఆదివాసి గిరిజనులకు పోడు హక్కులు కల్పించారు ఉద్యోగాల భర్తీ లోను ఆదివాసి గిరిజనులకు ప్రత్యేక హక్కులు కల్పించాము ఏజెన్సీ ఏరియాలో ఆదివాసి గిరిజనులకు ఉద్యోగాలు కల్పించేందుకు జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్నాము అందరికీ భూములు ఇండ్లు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే కొమరం భీం ఆశయాలను సాధించిన వాళ్ళమవుతాం తెలంగాణ ఉద్యమ నినాదం కూడా నీళ్లు నిధులు నియామకాలు అంతకుముందే జల్ జంగల్ జమీన్ పోరాటాలు చేశారు ఆ స్ఫూర్తితోనే తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం సాగింది కొమరం భీం వర్ధంతి అధికారికంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కి డిప్యూటీ సీఎం ట్రైబల్ శాఖ మంత్రి లక్ష్మణ్ కి ధన్యవాదాలు సమాజం కోసం పాటుపడిన వారి త్యాగాలను కొని ఆడాలి కేవలం సంబరాలు చేసుకుంటే సరిపోదు వారి త్యాగాలను గుర్తు చేసుకొని వారి స్ఫూర్తిని ముందు తరాలకు అందజేయాలి. జై కొమరం భీమ్

## తెలంగాణ టిడిపి నాయకులతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ

### తెలంగాణలో పూర్వ వైభవం కోసం సీఎం చంద్రబాబు ఫోకస్

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 07

తెలంగాణలో టీడీపీ పార్టీ అభివృద్ధిపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మళ్లీ ఫోకస్? పెట్టారు. కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీ అభివృద్ధి గురించి ఆయన పెద్దగా పట్టించుకోలేదు. ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు తెలంగాణ టీడీపీ నేతలతో ఈరోజు సాయంత్రం భేటీ కానున్నారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక, స్థానిక ఎన్నికలపై ఆయన చర్చించనున్నారు. జూబ్లీహిల్స్? స్థానానికి నవంబర్? 11న ఎన్నిక జరగనుంది. ఇక్కడ టీడీపీకి క్యాడర్? ఉంది. దీంతో ఈ ఎన్నికల్లో పోటీ చేయాలా..? లేదంటే ఇతరులకు మద్దతు ఇవ్వాల అనేదానిపై చర్చించనున్నారు.

మళ్ళీ పూర్వ వైభవం కోసం పాకులాట

తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకు రావాలని చంద్రబాబు కొంతకాలంగా ప్రయత్ని స్తున్నారు. గతంలో తెలంగాణలో కీలకంగా ఉన్న పార్టీకి.. ఇప్పుడు కూడా రెండు మూడు జిల్లాల్లో పట్టు ఉంది. దీంతో అక్కడి నుంచి మళ్లీ విస్తరించాలని ప్రణాళికలు రచిస్తున్నారు. 2014 ఎన్నికల్లో సైతం టీడీపీ తెలంగాణలో 15 స్థానాల్లో విజయం సాధించింది. అనంతరం పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు బీఆర్?ఎస్?లో చేరారు. ఓటుకు నోటు కేసు అనంతరం తెలంగాణలో టీడీపీ గురించి బాబు పట్టించుకోవడం మానేశారు. తెలంగాణ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిలుగా పలువురు పని చేసినా ఎన్నికల్లోపోటీ చేసే అవకాశం మాత్రం ఇవ్వలేదు చంద్రబాబు.



ARAVINDA AYURVEDA HAIR OIL IS BEST SOLUTION
HAIR PROBLEMS
ARAVINDA
AYURVEDA
HAIR OIL
- DANDRUFF - HAIR FALL - ITCHY SCALP
- MIGRAINE FREE - THINNING HAIR - SPLIT ENDS
REDUCTION HAIR FALL AND DANDRUFF WITHIN 10 TO 20 DAYS OF USE.
TELANGANA & ANDHRA PRADESH
CONTACT : 8886084055

Pro. S. Bheema, S.Munna
Cell : 83176 60648, 6372481091.
Sri BS MOTORS శ్రీ బి.యస్ మోటర్స్
Car Services
The Best Service
24/7 SERVICE

సోలార్ CRR
ఇప్పుడు
ఖమ్మం & కొత్తగూడెంలో
SOLAR CRR ENERGY
EMI Starting at Rs.2,322/-
8 YEARS INVERTER WARRANTY
30 YEARS SOLAR WARRANTY
ప్రతి ఇన్స్టాలేషన్ పైన ఉచిత ప్రభుత్వ సబ్సిడీ
రూ. 78,000 వరకు
ప్రభుత్వ ఆమోదం పొందిన సోలార్ ప్యానెల్ కంపెనీ
ప్రతి నెల మీరు కట్టే కరెంటు బిల్లు కి బదులుగా EMI కట్టి ఫ్రీగా సోలార్ ప్యానెల్స్ పెట్టించుకోండి.!
CRR SOLAR
Cell No:- 9000005078 , 9133935333
ప్రకాష్ జాదవ్

## మాగనూర్ లో.మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మాగనూర్ మండలకేంద్రంలో చిట్టెం రాంమోహన్ రెడ్డి నాయకత్వం ను బలపరస్తూ కెసిఆర్ పైన అభిమానం తో మాగనూర్ మండల కేంద్రంనికి చెందిన ప్రముఖ వ్యాపారవేత శ్రీ గారెలు అశోక్ గౌడ్ రాధికా దంపతులు పార్టీ లోకి జాయినింగ్ కావడం జరిగింది అయన తో పాటు సీనియర్ నాయకులు ఐడీసీ మారెప్ప గౌడ్, బింగి తాయప్ప, మంగలి గోపాల్, ఈ నవీన్ గౌడ్ లు తదితరులను మాజీ. ఎమ్మెల్యే. చిట్టెం రాంమోహన్ రెడ్డి సాధారంగా ఆహ్వానించారు ఇట్టి కార్యక్రమం లో సీనియర్ నాయకులు డిజిల్ సాయిబాన్న, పూల రాములు, పల్లె మారెప్ప, ఎస్. లక్ష్మణ్, వాకిటి రాజు, ఆడివప్ప, గజపతి,ఎగునూర్. వెంకటేష్, బుడగ జంగం నారాయణ, కొనుంటి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## పాలస్తి నాపై ఇజ్రాయిల్ దాడి పై ఏఐవైఎఫ్ నిరసన




నివాస్ న్యూస్ ప్రతినిధి వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పాలస్తి నాపై ఇజ్రాయిల్ దాడిపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ఇన్చార్జి రమేష్, జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ మాట్లాడారు. అమెరికా ప్రేరేపణతో పాలస్థి నాపై ఇజ్రాయిల్ దాడి దుర్మార్గమన్నారు. పిల్లలు వృద్దులు ఎందరో ప్రాణాలు కోల్పోయారని ఇజ్రాయిల్ దాడిని అమెరికా విధానాన్ని ప్రపంచం ఖండించాలన్నారు. యుద్ధం ఆపాలని ప్రపంచశాంతి వర్ధిల్లాలని, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని నినాదాలు చేశారు. యుద్ధం ఆపకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉ ధృతం చేస్తామన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ శ్రీనివాసులు మహమ్మద్ ఎండి నదీమ్ వంశీ లక్ష్మీనారాయణ బాలిమియా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మరో భారీ పెట్టుబడి

**రూ.9 వేల కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చిన అమెరికాకు చెందిన ఎలి లిల్లీ సంస్థ**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

హైదరాబాద్ లో మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్, క్వాలిటీ సెంటర్హౌఏర్పాటుకు సుముఖత ఈ మేరకు సంస్థ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి తో భేటీ పరిశ్రమలు పెట్టే వారికి అన్నిరకాలుగా అండగా ఉంటామన్న సీఎం

## అమరావతి ఈనెలలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జిల్లాల పర్యటన .



**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

జిల్లాల పర్యటన షెడ్యూల్ సిద్ధం చేస్తున్న ఉపముఖ్యమంత్రి కార్యాలయం. తొలుత పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వెళ్లనున్న పవన్‌కల్యాణ్. అస్వస్థతకు గురైన విద్యార్థుల గురుకుల పాఠసాలను పరిశీలించనున్న పవన్.

## రామ్మూర్తి నాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఏపీ సీఎం






**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

నారావారిపల్లెలో తన సోదరుడు రామ్మూర్తి నాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , భువనేశ్వరి , మంత్రి నారా లోకేష్ , నారా రోహిత్–గిరీష్ పాల్గొన్నారు. అనంతరం రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి సీఎం నివాళులర్పించారు.

## కీలక భేటీ తెలంగాణ తెలుగుదేశం నేతలకు అమరావతి నుంచి పిలుపు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబుతో సమావేశంకానున్న టీటీడీపీ నేతలు సాయంత్రం 6గంటలకు ఉండవల్లిలో సమావేశం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై టీటీడీపీ నేతలకు దిశానిర్దేశం చేయకున్న చంద్రబాబు చంద్రబాబుతో సమావేశానికి హాజరుకానున్న బక్కిన నరసింహులు, అర్వింద్ కుమార్ గౌడ్, నన్నూరి నర్సిరెడ్డి తదితరులు

## ఎట్టకేలకు చంద్రబాబు తెలంగాణ టీడీపీ నాయకుల వత్తిడికి తలొగ్గక తప్పలేదు.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

ఈరోజు తెలంగాణ రాజకీయాలమీద నాయకులతో చర్చించి ఒకనిర్ణయానికి రావాలని నిర్ణయించడం టీడీపీ శ్రేణుల్లో సంతోషం కనిపిస్తుంది.తెలంగాణ లో టీడీపీ నీ బ్రతికించడానికి మంచి అవకాశం గా టీ టీడీపీ నాయకులు బాబు ని కోరడం కొన్ని స్థానాలలో టీడీపీ బలంగా ఉందన్న సంగతి చెప్పడం తో పాటు టి టీడీపీ అధ్యక్షుడిని వెంటనే నిర్ణయించాల్సిందిగా పలువురు కోరడం..జూబ్లీహిల్స్ ఎన్నికల లో అనుసరించాల్సిన వ్యూహం మీద చర్చ చేయడానికి ఈరోజు సమావేశం అవ్వడం విశేషం.బాబుగారు ఎలాంటి నిర్ణయిం తీసుకుంటారా అని మిగిలిన పార్టీ నాయకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.తిరిగి మళ్ళీ టీడీపీ తెలంగాణ లో పోటీ చేస్తే ఎవరికినష్టంఎవరికి లాభం అన్న విషయం మీద అప్పుడే చర్చలు మొదలయ్యాయి.టీడీపీపార్టీ తిరిగి తెలంగాణ లో బలపడాలి అనీ బాబుగారు నిర్ణయం తీసుకొంటే పార్టీ లో చేరికలు తెలంగాణరాజకీయాలను మార్చే అవకాశం లేకపోలేదు.

## హర్యానా సీనియర్ ఐపిఎస్ అధికారి ఆత్మహత్య

**నివాస్ న్యూస్ ప్రతినిధి** రాయ్‌పూర్ : హర్యానా సీనియర్ ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ తనను తాను కాల్చుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు సీనియర్ అధికారులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం చండీగఢ్‌లోని సెక్టార్ 11లోని తన నివాసంలో ఆయన గన్‌తో కాల్చుకున్నారని అన్నారు. ఎస్‌హెచ్‌ఓ మరియు ఆయన బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ (సిఎఫ్ఎస్ఎల్) బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తోందని, దర్యాప్తు కొనసాగుతోందని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కున్వర్‌దీప్ కౌర్ తెలిపారు. 2001 బ్యాచ్ అధికారి అయిన పురాన్‌కుమార్, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## నారావారిపల్లి నుండి రోడ్డు మార్గాన పనపాకంకు చేరుకొన్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ .

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**



మంత్రి నారా లోకేష్ వెంట ఎమ్మెల్యే పులివర్తి నాని , పులివర్తి వినీల్ డీసీఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు స్వగ్రామం గడ్డంవారిపల్లికి చేరుకున్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ . మంత్రి నారా లోకేష్కి ఘన స్వాగతం పలికిన నాయకుల కార్యకర్తలు.గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్ .ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మంత్రి నారా లోకేష్ . డీసీఎంఎస్ చైర్మన్ దివంగత పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి నారా లోకేష్ , ఎమ్మెల్యే పులివర్తి నాని , పులివర్తి వినీల్ .అనంతరం డీసీఎంఎస్ చైర్మన్ దివంగత పల్లినేని సుబ్రమణ్యం నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి నారా లోకేష్ . చంద్రగిరి మండలంలో సీనియర్ నాయకుడు డీసీఎంఎస్ చైర్మన్ దివంగత పల్లినేని సుబ్రమణ్యం నాయుడు మృతి పార్టీకి తీరని లోటు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. పల్లినేని సుబ్రమణ్యం నాయుడు కుటుంబానికి ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపిన నారా లోకేష్ .

## హైదరాబాద్ మంత్రి పొన్నం పై అడ్లూరి లక్ష్మణ్ ఆగ్రహం


**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**



మాదిగలు అంటే అంత చిన్న చూపా?: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పొన్నం వ్యాఖ్యలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నా: అడ్లూరి లక్ష్మణ్ పొరపాటున ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవం ఉంటుంది పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడడం నాకురాదు వివేక్ లాగా నా దగ్గర డబ్బులు లేవు: అడ్లూరి లక్ష్మణ్ నేను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం నా తప్పా? త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తా: అడ్లూరి లక్ష్మణ్ నేను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారు: అడ్లూరి లక్ష్మణ్ నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు: అడ్లూరి లక్ష్మణ్

## అతి త్వరలో గూగుల్ మ్యాప్ లో ఆర్టీసీ బస్సులు! వేర్ ఇస్ మై బస్?

**హైదరాబాద్ నివాస్ న్యూస్**




అక్టోబర్ 7 తెలంగాణలో ఆర్టీసీ బస్సుల రాకపోకల సమాచారాన్ని ప్రయాణికులకు గూగుల్ మ్యాప్ లో అందిస్తామని గూగుల్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది ఇదే విషయాన్ని వివరిస్తూ... ఆర్టీసీ ఎండీకి ఐటి శాఖ లేఖ రాసింది,గూగుల్ ప్రతినిధి ఒకరు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిని తాజాగా కలిసి చర్చించారు. ఆర్టీసీ బస్సుల లైవ్ డేటాను గూగుల్ కు షేర్ చేయాలని కోరారు ఈ మేరకు ఆర్టీసీ యాజ మాన్యం సానుకూలంగా స్పందించింది..

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు గమ్యస్థానానికి ఎంత దూరంలో ఉ న్నామన్న సమాచారం తెలుసుకో వడంతోపాటు క్యూఆర్ ఆధారిత డిజిటల్ బస్సు పాస్, బస్సు టికెట్ల వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం వినియోగిస్తున్న 'గమ్యం' యాప్‌తో బస్సు బయలు దేరిన టైం, ఏ మార్గంలో ఎక్కడుంది, బస్ స్టాప్ కు ఎప్పుడు చేరుకుంటుంది వంటి పూర్తి సమాచారం ఇస్తున్నా అక్కడక్కడ కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి.

ఈ నేపథ్యంలోనే గూగుల్ మ్యాప్స్ సాయంతో మరింత కచ్చితత్వంతో బస్సుల రాకపోకల వివరాలను తెలుసుకో వచ్చు. ఇటీవల జరిగిన సమావేశ నిర్ణయం మేరకు టీజీఎస్ఆర్టీసీ అధికారు లు.. బస్సుల సమస్త సమాచారాన్ని గూగుల్‌కు అందించనుండటంతో గూగుల్ మ్యాప్స్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

వారం, పది రోజుల్లో గూగుల్‌కు ఆర్టీసీ బస్సుల డేటా అందించనున్న నేపథ్యంలో దీపావళికల్లా హైదరాబాద్ సిటీ బస్సుల సమాచారం ప్రయాణి కులకు అందుబాటులోకి వస్తుంది. దశల వారీగా రాష్ట్రంలోని మిగతా బస్సుల సమాచారం గూగుల్ మ్యాప్స్‌లో పొందుపరుస్తారు.

మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం నిర్వహిస్తున్న 'మీటికెట్' యాప్ ద్వారా త్వరలో టీజీ ఆర్‌టీసీ ఇంటర్‌సిటీ బస్సు సేవలు, క్యూఆర్ ఆధారిత డిజిటల్ బస్ పాస్‌లు అందుబాటు లోకి వస్తాయి. రాష్ట్ర స్మార్ట్ మొబిలిటీ ప్రణాళికలో భాగంగా చేపట్టిన సేవల విస్తరణతో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతం కానుంది.

ఇక బస్సు టికెట్లు, నెలవారీ పాస్‌లు 'మీ టికెట్ యాప్'లోనే పొందొచ్చు. క్యూఆర్ కోడ్ బస్సు టికెట్లు, డిజిటల్ పాస్ సేవల ప్రారంభ తేదీని త్వరలో ప్రకటిస్తామని టి జి ఆర్ టి సి తెలిపింది.

## గర్ల్స్ హాస్టల్లో వ్యభిచారం 11 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 7 జార?ండ్ రాష్ట్రం రాంచీలో షాకింగ్ ఘటన వెలుగుచూసింది. అక్కడి గర్ల్స్ హాస్టల్‌లో వ్యభిచారం జరుగుతోందని సమాచారం అందుకున్న పోలీసులు హాస్టల్‌పై దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో పది మంది యువతులు ఉండటం సంచలనం రేపుతోంది. ఈ ఘటనతో హాస్టల్ భద్రత, పర్యవేక్షణ వ్యవస్థలపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. కాలేజీల్లో చదువుతున్న యువతులు డబ్బుల కోసం ఇలా దారితప్పుతున్నారని నెటిజన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు విచారణ జరుపుతున్నారు.



# తల్లిదండ్రులను కొట్టి గెంటేసిన కొడుకు



**భద్రాచలం నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

తెలంగాణ రాష్ట్రం భద్రాచలంలో ఓ కొడుకు తన తల్లిదండ్రులను కొట్టి ఇంట్లోంచి గెంటేసిన అమానవీయ ఘటన చోటుచేసుకుంది. వనచర్ల వెంకటేశ్ తన తల్లిదండ్రులైన రాంబాబు, మంగమ్మలను చితకబాది రోడ్డుపైకి గెంటేశాడు. ఆ రాత్రి వారు పక్కింట్లో నిద్రపోగా వారికీ ఆశ్రయం ఇచ్చిన వారిని ? బూతులు తిట్టాడు. తన సోదరి కేతా భవాని తల్లిదండ్రులతో కలిసి ఉంటుండటంతో ఆమెను ఇంట్లోంచి వెళ్ళిపోవాలని ఒత్తిడి చేసేందుకు వెంకటేశ్? ఈ చర్యకు పాల్పడినట్లు సమాచారం.

# ఎర్రగడ్డలో అపార్ట్‌మెంట్ వాసుల ఆందోళన



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

హైదరాబాద్‌నగరంలోని ఎర్రగడ్డలో పలువురు అపార్ట్‌మెంట్ వాసులు ఆందోళన చేపట్టారు. బ్రిగేడ్ సీటాడెల్ అపార్ట్‌మెంట్ వెనుకవైపు శ్మశాన వాటిక కోసం ప్రభుత్వం స్థలం కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ అక్కడి అపార్ట్‌మెంట్ వాసులు నిరసన తెలిపారు.

# భారతదేశం తన కొత్త హైపర్‌సోనిక్ క్షిపణి 'ధ్వని'ని 2025 చివరి నాటికి పరీక్షించనుంది,



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

ఇది బ్రహ్మోస్ కంటే ప్రాణాంతకం మరియు వేగవంతం అని చెప్పబడింది 7,400 కి.మీ. (మ్యాక్ 5ం) వేగం. ప్రపంచం లో అమెరికా, చైనా, పాకిస్తాన్, ముస్లిం దేశాలకు వణుకు పుట్టిస్తున్న మోదీ ప్రభుత్వం ఇలాంటివి దేశ ద్రోహులకు, భారత దేశంలో ఉంటూ పాకిస్తాన్ కు సపోర్ట్ చేసే కాంగ్రెస్ దాని మిత్ర కూటమి , కమ్మీ నిస్టు గల్లాకు , వారి ఓటు బ్యాంకు కి ఇలాంటివి నచ్చదు,

# ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ ను అభినందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రకృతి ప్రేమికుడు, ఉపాధ్యాయుడు బాలు నాయక్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు, శ్రీనగర్ కాలనీ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్, సామాజిక వేత్త లగడపాటి రమేష్ చంద్ అభినందించారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా మొక్కలు నాటుతూ, సమాజంలో హరిత స్ఫూర్తిని నింపుతున్న బాలు నాయక్ సేవలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని లగడపాటి రమేష్ చంద్ పిలుపునిచ్చారు.

# భూక్య విక్రమ్ లావణ్య ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, రాజు నాయక్, రవినాథ్, లక్ష్మణ్ నాయక్, అచ్చులాల్, రాజన్న





**హనుమకొండ జిల్లా అక్టోబర్ 7 న్యూస్**

హన్మకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ లో ఈరోజు నునావత్ బుజ్జి లక్ష్మణ్ నాయక్, కుమార్తె లావణ్య , భూక్య లేట్ జేత్రామ్ సక్కుబాయి, కుమారుడు విక్రమ్, తో ఈరోజు ఎంగేజ్మెంట్ చేయడం జరిగింది ఈ ఎంగేజ్మెంట్ లో పాల్గొన్న ముఖ్య నాయకులు కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, లావుడియా వనిత గోవర్ధన్ నాయక్, వనిత రవినాథ్, మౌనిక మురళి నాయక్ మనసా రవి రాధిక బాలు నాయక్, సునీత లక్ష్మణ్ నాయక్, రజిత అచ్చులాల్, అనిత రాజన్న, విజయ మంజీ నాయక్, భద్రమ్మ లచ్చి రామ్ నాయక్, రఘు, శ్రీధర్, బుజ్జి లక్ష్మణ్, భూక్య సునీత మోహన్ నాయక్, నీలా శ్రీను, కమల రమేష్, నవీన్, శ్రీలత, బద్రి కిషన్ నాయక్, బోడ బాలమణి రాజేందర్, రాజేశ్వరి విజయ్, చంద్రకళ కిషన్, రాజేశ్వరి, భవాని కిషోర్, జానకి, ఈరమ్మ ,మనీ, ఝాన్సీ యాకూబ్, రజిత రవీందర్ నాయక్, విమల జాట్ మాల్, ప్రమోద్, బాలాజీ, శ్రీను, శ్రీలత సంతోష్ ,బిల్డర్ రాజు రాధా, లక్ష్మణ్ నాయక్ ,మొదలైన వారు విక్రమ్, లావణ్య ,ఎంగేజ్మెంట్ లో పాల్గొని ఇద్దరినీ ఆశీర్వదించిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు అయ్యగారు మంతిని రామ్ శర్మ, పూజ చేసి సాంప్రదాయ ప్రకారంగా ఎంగేజ్మెంట్ చేయడం జరిగింది. వచ్చి ఆశీర్వదించిన బంధుమిత్రులకు ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలుపుకున్న విక్రమ్ లావణ్య బుజ్జి లక్ష్మణ్ సునీత లక్ష్మణ్ రజిత అచ్చులాల్ అనిత రాజన్న బంధుమిత్రులు

# వాల్మీకి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసిన ఏపీ సీఎం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

వాల్మీకి జయంతి సందర్భంగా సీఎం క్యాంప్ చిత్రపటానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో దోమల నివారణ కు పైరత్రం పిచికారీ



**నివాస్ న్యూస్ పాల్వంచ**

పాల్వంచ మండలం మోడల్స్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు మంగళవారం దోమల నివారణ కు పైరత్రం పిచికారీ చేశారు. వైద్యాధికారులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని,జ్వరాలు వస్తే వెంటనే రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. దోమకాటు వలన మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్ నాయక్ సబ్ యూనిట్ ఆఫీసర్ జేతురాం,పాఠశాల హెచ్ఎం ఎన్ చందు,హెల్త్ అసిస్టెంట్లు శంకర్ సురేష్,రామిరెడ్డి, పాఠశాల ఏఎన్ఎం శ్రీవిద్య,ఆశాకార్యకర్త, స్థానిక ఏఎన్ఎంలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అంశంలో కీలక పరిణామాలు!

## బీసీ రిజర్వేషన్ చుట్టూ రాజకీయం!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 07**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన బీసీలకు 42% రిజర్వేషన్ ఇప్పుడు రోజుకు ఒక తలనొప్పిగా మారుతుంది, ఇప్పటికే స్థానిక సంస్థలపై అనేక డౌట్లు ఉన్నాయి. 42% రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. అటువైపు హైకోర్టులో మాధవరెడ్డి వేసిన పిటిషన్ పై రేపు మరోసారి విచారణ జరగనుంది.

నిన్న సుప్రీంకోర్టు హైకోర్టు లోనే తేల్చుకోవాలంటూ పిటిషన్ ను కొట్టేసింది. రేపు హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందా?అనేది అందరికీ పెద్ద సస్పెన్స్. ఇలాంటి టైంలో బీసీల్లోను ఐక్యత కనిపించట్లేదు. ఎందుకంటే ఈ రిజర్వేషన్లు వచ్చినా కూడా బీసీలందరికీ న్యాయం జరగదని.. కొన్ని కులాలకు మాత్రమే ఈ రిజర్వేషన్లతో లాభం జరుగుతుందని మిగతా కులాలు అంటున్నాయి.

యాదవ, ముదిరాజ్, పద్మశాలి, గౌడ్స్, మున్నూరు కాపు లాంటి కొన్ని కులాలే ఇప్పటికీ రాజకీయాల్లో ఆధిపత్యాన్ని చలాయిస్తున్నాయి. బీసీల నుంచి ఎక్కువమంది ఈ సామాజిక వర్గాలకు చెందిన నేతలే ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ఎంపీలుగా కొనసాగుతున్నారు. దీంతో ఎంబీసీ కులాలు అయిన మిగతావాళ్లు మరో పిటిషన్ వేశారు.

ఈ రిజర్వేషన్లు వచ్చినా సరే బీసీల్లోనూ ఆధిపత్యా న్ని చలాయిస్తున్న ఐదారు కులాలకే న్యాయం జరుగు తుంది తప్ప.. తమదాకా సీట్లు రానివ్వరని వాళ్లు అంటున్నారు. కాబట్టి తమకు సపరేట్ గా ఈ 42% రిజర్వేషన్లలో కొన్ని సీట్లు కేటాయించేలా తీర్పు కావాలంటున్నారు.

తమకు కూడా రాజకీ యంగా ఎదిగే అవకాశం కల్పించాలని కోరుకుంటు న్నారు. ఎందుకంటే కనీసం వార్డు మెంబర్ కూడా కాని 136 బీసీ కులాలు ఉన్నా యంటే తమ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలం టున్నారు.

దీంతో బీసీల మధ్య మళ్లీ పోరు కనిపించేలా ఉంది. ఇప్పటికే కులాల మధ్య చాలా వివాదాలు నడుస్తున్నాయి. ఈ 42% రిజర్వేషన్ తీసుకొచ్చిన తర్వాత మిగతా కులాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. రాజ్యాంగపరంగా ఇచ్చిన రిజర్వేషన్లకు మించి ఈ జీవో ఉందంటూ అటు కోర్టులు కూడా చెబుతున్నాయి.

ఇలాంటి సమయంలో బీసీలకు న్యాయం చేయాలని తీసుకొచ్చిన ఈ జీవో.. ఇప్పుడు అదే బీసీల మధ్య చిచ్చు రాజేసేలా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా వెనుక ముందు ఒకటికి పది సార్లు ఆలోచించి తీరాల్సిందే. ఏమాత్రం అటు ఇటు నిర్ణయాలు తీసుకున్నా కుల సంఘాల నుంచి నిరసనలు తప్పవని రాజకీయ నిపుణులు చెప్తున్నారు.

# ఆల్వాల్ లోని ఐటిఐ కాలేజీలో నూతనంగా ప్రారంభించిన ఏటీసీ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు..






**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆల్వాల్ లోని ఐటిఐ కాలేజీలో నూతనంగా ప్రారంభించిన ఏటీసీ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ టి సి సెంటర్ లో పెండింగ్ లో ఉన్న ఏసీ ఫిట్టింగ్ కంప్యూటర్ ఇన్స్టాలేషన్ వంటి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు సెంటర్లోని మిషనరీని తరగతి గదులను పరిశీలించారు మొత్తము ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఎన్ని ట్రేడ్లు ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఒక్కొక్క ట్రేడ్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని వారికి సరిపడా బోధన సిబ్బంది ఉన్నారా అని ఆరా తీశారు టెక్నాలజీ కోర్సులలో ప్రాక్టికల్ థియరీ క్లాసులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు బోధన సిబ్బంది సమాధానం ఇస్తూ వర్క్ షాప్ రూఫ్ లీకేజ్ అవుతుందని పారిశుద్ధ్య సిబ్బంది కొరత ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి తదుపరి చర్యలు తీసుకుంటానని తెలిపారు ఈ పర్యటనలో డివో శేఖర్ రెడ్డి సూపరింటెండెంట్ శైలజ బోధన సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# 11వ భారత జాతీయ జానపద సాహిత్య భాష సదస్సుకు డా. బానోత్ స్వామి.



MINISTRY OF CULTURE — MINISTRY OF EDUCATION

11th All India Conference of Linguistics and Folklore

11ਵੀਂ ਸਰਬ ਭਾਰਤੀ ਭਾਸ਼ਾ ਵਿਗਿਆਨ ਅਤੇ ਲੋਕਧਾਰਾ ਕਾਨਫਰੰਸ

The Role of Folklore, Language and Culture in Education and Nation-Building: NEP 2020

ਰਾਸ਼ਟਰ ਦੀ ਸਿਰਜਣਾ ਅਤੇ ਸਿੱਖਿਆ ਲਈ ਭਾਸ਼ਾ ਅਤੇ ਸਭਿਆਚਾਰ ਦਾ ਕਾਰਜ : ਕੌਮੀ ਸਿੱਖਿਆ ਨੀਤੀ 2020

INAUGURAL CEREMONY || ਉਦਘਾਟਨੀ ਸਮਾਗਮ

08.10.2025 || 10:30 am

Dr Manmohan Singh Auditorium || ਡਾ. ਮਨਮੋਹਨ ਸਿੰਘ ਆਡੀਟੋਰੀਅਮ

| | |
|---|---|
| Chief Guest | ਮੁੱਖ ਮਹਿਮਾਨ |
| Dr S.S. Johal (Padam Bhushan Awardee) | ਡਾ. ਸਰਦਾਰਾ ਸਿੰਘ ਜੌਹਲ (ਪਦਮ ਭੂਸ਼ਨ) |
| Guest of Honour | ਵਿਸ਼ੇਸ਼ ਮਹਿਮਾਨ |
| Dr Jagdeep Singh, Vice Chancellor, Punjabi University, Patiala | ਡਾ. ਜਗਦੀਪ ਸਿੰਘ, ਵਾਈਸ ਚਾਂਸਲਰ,ਪੰਜਾਬੀ ਯੂਨੀਵਰਸਿਟੀ, ਪਟਿਆਲਾ |
| Presiding Officer | ਪ੍ਰਧਾਨਗੀ |
| Dr Satbir Singh Gosal, Vice Chancellor, Punjab Agricultural University, Ludhiana | ਡਾ. ਸਤਿਬੀਰ ਸਿੰਘ ਗੋਸਲ, ਵਾਈਸ ਚਾਂਸਲਰ, ਪੀ.ਏ.ਯੂ, ਲੁਧਿਆਣਾ |
| Dr Nirmal Jaura, Director Students' Welfare, PAU, Convenor | Dr Jagdish Kaur, Chairperson, Dr Surjit Patar Chair, Organizing Secretary |



**హనుమకొండ జిల్లా అక్టోబర్ 7 న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ తెలుగు శాఖలో ప్రస్తుతం పోస్ట్ డాక్టోరల్ ఫెలో గా పనిచేస్తున్న డా. బానోత్ స్వామి కి పంజాబ్ విశ్వవిద్యాలయం జానపద భాషా శాఖ మరియు భారతీయ భాష సంస్థ నుండి సదస్సు ఆహ్వానం అందింది. భారతీయ భాష సంస్థ మైసూరు పంజాబ్ విశ్వవిద్యాలయం జానపద శాఖ వారు సంయుక్తగా నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు అక్టోబర్ 8 నుండి 10 2025 వరకు జరిగే " భారత జాతీయ లింగ్విస్టిక్స్ మరియు జానపద సాహిత్యం" అనే సదస్సులో తెలంగాణ రాష్ట్రంలో అంతరించిపోతున్న గిరిజన మౌఖిక భాషలు అనే అంశం మీద పత్ర సమర్పణ చేయనున్నారు. సదస్సుకు ఎంపికైన డా: బానోత్ స్వామి కు విశ్వవిద్యాలయం ఆర్ట్స్ డీన్ ఆచార్య సురేష్ లాల్, పర్యవేక్షకులు జరుపుల రమేష్, తెలుగు శాఖ అధ్యక్షులు మామిడి లింగయ్య, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్‌చిర్ర రాజు తెలుగు శాఖ అధ్యాపకులు అభినందించారు.

# అత్యాచారం కేసులో యూట్యూబర్ అరెస్ట్,



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7 బిహార్‌కు చెందిన నటుడు, యూట్యూబర్ మనీ మిరాజ్ ను యు.పి పోలీసులు అరెస్ట్ చేశారు. మహిళా యూట్యూబర్ పై అత్యాచారం కేసులో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. తనతో అసహజ శృంగారం చేశాడని, అబార్షన్ చేయించాడని, మతం మార్చుకోవాలని బలవంతం చేశాడని బాధితురాలు ఎఫ్.ఐ ఆర్.లో పేర్కొంది. కాగా మటన్ కొట్టులో పనిచేసే మిరాజ్ కామెడీ వీడియోలు, భోజ్పురి సినిమాల ద్వారా పాపులరయ్యాడు. ఇతడికి యూట్యూబ్ ఇన్ స్టా, ఎఫ్.బి లో మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు.

# ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు పెద్దపల్లి ఎంపీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంగళవారం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యేందుకు బయలుదేరారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ సమావేశంలో భారతదేశం తరఫున దేశ అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటివరకు కొద్దిమంది ఎంపీలు మాత్రమే హాజరైన ఈ ప్రతిష్టాత్మక వేదికపై తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించడం విశేషం.

# గడ్డి మందు తాగి ప్రేమజంట ఆత్మహత్యాయత్నం!



జనగాం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 7

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలో విషాదం చతు చేసుకుంది. తాటికొండ గ్రామంలో ప్రేమజంట గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. వీరిలో ప్రియుడు మారపాక అన్వేష్ (26) చికిత్స పొందుతూ మృతి చెందగా, ప్రియురాలు గడ్డం పావని (22) వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# సంక్రాంతికి మహేశ్ బాబు కొత్త మల్టీప్లెక్స్ ప్రారంభం

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7

హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ప్రాంతంలో సూపర్ స్టార్ మహేశ్ బాబు భాగస్వామ్యంతో ఏ ఎం బి క్లాసిక్' అనే కొత్త మల్టీప్లెక్స్ 2026 సంక్రాంతికి ప్రారంభం కానుంది. గతంలో మూతపడిన ఓడియన్, మినీ ఓడియన్ థియేటర్ల భాగస్వామ్యంతో సరికొత్త హంగులతో ప్రారంభోత్సవం జరపనుంది. సినిమాటిక్ అనుభూతికి పెంపొందించే విధంగా మల్టీప్లెక్స్‌లో 7 విలాసవంతమైన స్క్రీన్‌లు, డాల్బీ అట్మోస్ సౌండ్ సిస్టమ్, 4K లేజర్ ప్రొజెక్షన్ స్క్రీన్‌లు ఉంటాయి.

## సిజెఐపై దాడి యత్నంపై నిరసన

నివాస్ న్యూస్ ప్రతినిధి

సత్తెనపల్లి : భారత లౌకిక రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి.. సనాతన ధర్మం పేరుతో మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తెచ్చే కుట్రలో భాగమే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై మతోన్మాదుల దాడి యత్నమని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య విమర్శించారు. మంగళవారం స్థానిక తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అధ్యక్షతన నిరసన సభ నిర్వహించారు.



ఈరోజు ఖమ్మం రూరల్ మండలం ఆరే0పుల గ్రామానికి చెందిన పల్లవి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లో శ్రీ ప్రధాని నరేంద్ర మోడీ గారిచే మీదగా అవార్డు తీసుకున్న సందర్భంగా ఖమ్మం రూరల్ అధ్యక్షులు జాటోత్ మధు నాయక్ ఆధ్వర్యంలో పల్లవి గారిని సన్మానించిన బిజెపి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధనపాల్ సూర్యనారాయణ గారు బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు గారు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు గారు జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి వీరభద్రం గుండె ఉపేందర్ రావు పాల్గొన్నారు

# భార్యతో డ్యాన్స్ చేస్తూ భర్త మృతి?



విశాఖ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 07

ఇప్పటికే ఎంతో మంది డీజే సౌండ్స్‌తో ప్రాణాలు విడిచారు.. డీజే భారీ శబ్దాల మధ్య హుషారుగా డ్యాన్స్ చేస్తూ కన్ను మూస్తున్నారు ఇక, డీజేలకు పర్మిషన్ లేదని ఎప్పటికప్పుడు పోలీసులు స్పష్టం చేస్తున్నా.. అక్కడక్కడ ఇంకా వాడుతూనే ఉన్నారు.. తాజాగా విశాఖపట్నం జిల్లా పెందుర్తిలో విషాదాన్ని నింపింది పెందుర్తిలో డీజే సౌండ్స్‌కు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలి ఓ వ్యక్తి ప్రాణాలు విడిచాడు.. దీంతో, స్థానికంగా విషాదం నెలకొంది.. దుర్గాదేవి నిమజ్జనం కార్యక్రమంలో సోమవారం రాత్రి డీజే ఏర్పాటు చేశారు.. ఈ ఉత్సవాల్లో భార్య లక్ష్మితో డ్యాన్స్ చేస్తూ త్రినాథ్ (56) అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.. దుర్గాదేవి నిమజ్జనం కార్యక్రమంలో భార్య లక్ష్మి తో కలిసి ఉత్సాహంగా డ్యాన్స్ చేశాడు త్రినాథ్.. కొద్దిసేపటి తర్వాత డ్యాన్స్ చేస్తూ పక్కకు వెళ్లి నేలకొరిగాడు పెందుర్తి సమీపంలోని పెదగాడిలో ఈ ఘటన జరిగింది.. దీంతో, ఆ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.. అయితే, డీజే సౌండ్‌కి ఎటువంటి అనుమతులు లేవని చెబుతున్నారు పోలీసులు.


# హనీట్రాప్ రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి నుంచి డబ్బులు దోచేసిన కిలేడీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7

గుజరాత్‌లోని జునాగఢ్‌లో ఒక ఓ కిలేడీ బాగోతం వెలుగులోకి వచ్చింది. జునాగఢ్‌కు చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ అధికారికి ఫేస్‌బుక్‌లో ఊర్మిళ అనే మహిళతో పరిచయం ఏర్పడింది. అది కాస్తా హొటల్ గదిలో శృంగారం చేసేంతవరకు వెళ్లింది. ఆ తర్వాత తాను ప్రెగ్నెంట్ అయ్యానని, అబార్షన్ కోసం డబ్బు అవసరమని చెప్పి అతడి నుంచి డబ్బులు గుంజింది. అక్కడితో ఆగకుండా వారు ప్రైవేట్‌గా కలిసిన వీడియోలు బయటపెడతానని ఆ మహిళ వేరొకరితో బ్లాక్ మెయిల్ చేయించి డబ్బులు డిమాండ్ చేయించింది. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

# రైతులకు శుభవార్త.. దీపావళి కానుకగా పీఎం కిసాన్ 21వ విడత నిధులు విడుదల



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7

కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మరో శుభవార్త అందించడానికి సిద్ధమైంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ,పీఎం కిసాన్ పథకంలో భాగంగా 21వ విడత నిధులను విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేసింది. జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం, ఈ నిధులను దీపావళి పండుగ కానుకగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరో వారంలోపే ప్రతి రైతుకు ?2,000 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. ఈ నిర్ణయంతో కోట్లాది మంది రైతన్నలకు పండుగ సమయంలో ఆర్థిక ఊరట లభించనుంది.ఈ నిధుల విడుదలకు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. అయితే, లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసే ప్రక్రియ ఇప్పటికే తుది దశకు చేరుకుందని తెలుస్తోంది. కేంద్రం ఈ పథకం కింద అర్హులైన రైతులందరికీ ఏటా మూడు విడతల్లో మొత్తం ?6,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ 21వ విడత నగదు బదిలీ ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, పి.ఎం కిసాన్ లబ్ధిదారులు తమ ఖాతాల్లో డబ్బులు జమ కావడానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని అధికారులు ముఖ్య సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా, ఈ కేవైసీప్రక్రియను ఇంకా పూర్తి చేయని వారు వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా, ఆధార్ కార్డును బ్యాంక్ ఖాతాతో లింక్ చేయని రైతులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ రెండు ముఖ్యమైన పనులు పూర్తి కాకపోతే, నిధులు పొందడంలో జాప్యం జరిగే లేదా నిధులు నిలిచిపోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.బి పీఎం కిసాన్ పథకం రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వారి దైనందిన అవసరాలకు సహాయపడటానికి ఉద్దేశించిన కార్యక్రమం. 21వ విడత నిధులు దీపావళి పండుగ వేళ విడుదల కావడం అనేది రైతు కుటుంబాల్లో మరింత సంతోషాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. అన్నదాతలు తమ వ్యవసాయ పనులకు, ఇతర ఖర్చులకు ఈ డబ్బును వినియోగించుకోవచ్చు. రైతులు తమ వివరాలను సరిచూసుకొని, నగదు జమ అయ్యేందుకు అవసరమైన అన్ని ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసుకోవడం ఉత్తమం.

# క్రిప్టోపై కేంద్రం కీలక ప్రకటన.. ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ!

**ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను ప్రోత్సహించేది లేదని కేంద్రం స్పష్టీకరణ**

**ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ**

**రక్షణ లేనందునే క్రిప్టోలపై అధిక పన్నులు విధిస్తున్నామన్న పీయూష్ గోయల్**

**ఖతార్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు వేగవంతం**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబరేడు




దేశంలో క్రిప్టోకరెన్సీ భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వైఖరిని స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) లేదా దేశీయ కరెన్సీ వంటి ఎలాంటి ఆధారం లేని ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను తాము ప్రోత్సహించబోమని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తేల్చిచెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆర్‌బీఐ గ్యారెంటీతో కూడిన అధికారిక డిజిటల్ కరెన్సీని త్వరలోనే తీసుకురానున్నట్లు ప్రకటించారు. దోహాలో పర్యటిస్తున్న సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ "ఎలాంటి సార్వభౌమ లేదా ఆస్తిపరమైన మద్దతు లేని క్రిప్టోకరెన్సీలను మేం ప్రోత్సహించడం లేదు. ప్రజలు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాం. అందుకే వాటిపై నిషేధం విధించకపోయినా, వాటి వినియోగాన్ని నిరుత్సాహపరిచేందుకు భారీగా పన్నులు వేస్తున్నాం" అని వివరించారు. భారత ప్రభుత్వం తీసుకురాబోయే డిజిటల్ కరెన్సీ ప్రయోజనాల గురించి ఆయన వివరిస్తూ "ఆర్‌బీఐ హామీతో రానున్న ఈ డిజిటల్ కరెన్సీ ద్వారా లావాదేవీలు మరింత సులభతరం అవుతాయి. కాగితం వాడకం గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుత బ్యాంకింగ్ వ్యవస్థ కన్నా వేగంగా, పారదర్శకంగా లావాదేవీలు జరపవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రతి లావాదేవీని గుర్తించే సౌలభ్యం ఉంటుంది" అని తెలిపారు.

ఖతార్‌తో వాణిజ్య ఒప్పందంపై చర్చలు

ఇదే పర్యటనలో భాగంగా భారత్, ఖతార్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను విస్తరించే లక్ష్యంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై చర్చలు జరిపినట్లు గోయల్ వెల్లడించారు. ఖతార్ వాణిజ్య మంత్రితో జరిపిన సమావేశంలో ఈ చర్చలను వేగవంతం చేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మధ్య నాటికి లేదా మూడో త్రైమాసికం లోపు ఈ ఒప్పందాన్ని ఖరారు చేయగలమని భావిస్తున్నాం" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం 14.15 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ ఒప్పందం ద్వారా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇప్పటికే యూఏఈతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న భారత్, త్వరలో ఒమన్‌తో కూడా ఇలాంటి ఒప్పందంపై సంతకం చేయనుంది.

# తెలంగాణ గవర్నమెంట్రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు మందు ఇవ్వొద్దు : రాష్ట్ర వైద్యశాఖ హెచ్చరిక

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 7 చిన్నారులకు దగ్గు, జలుబు రాగానే సిరప్‌ల వైద్యం ప్రమాదకరమని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. పిల్లలకు దగ్గు మందుల వాడకంపై జాగ్రత్తలు పాటించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ సూచనల మేరకు వైద్యులు, తల్లిదండ్రులకు వైద్య ఆరోగ్యశాఖ సోమవారం అడ్వయిజరీ జారీ చేసింది.బి రెండేళ్లలోపు బాలలకు దగ్గు మందు ఇవ్వొద్దని, ఐదేళ్లలోపు పిల్లలకూ సాధారణంగా సిరప్‌లు వాడొద్దని పేర్కొంది. ఐదేళ్లు దాటిన చిన్నారులకు అవసరమైన మేరకు వైద్యుల పర్యవేక్షణలో సరైన మోతాదులో తక్కువ కాలంపాటు సిరప్‌లు వినియోగించాలని సూచించింది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కూడా నాణ్యమైన తయారీ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులే రోగులకందించాలని కోరింది. ఇదిలా ఉంటే, 2025 మే నుంచి 2027 ఏప్రిల్ వరకూ గడువు గల ఎస్ఆర్-13 బ్యాచ్ కోల్డ్రిఫ్ సిరప్‌ను వాడొద్దని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ హెచ్చరించింది. తమిళనాడులోని స్రేసన్ కంపెనీ తయారు చేసిన ఈ సిరప్ కలిగి ఉన్న వారు వెంటనే సమీప ఔషధ నియంత్రణ అధికారులకు అప్పగించాలని కోరింది. సంబంధిత ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-599-6969 అందుబాటులోకి తెచ్చింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు, బోధనాస్పత్రులకు ఈ సూచనలను తెలపడంతోపాటు కఠినంగా అమలు చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించింది. దగ్గుమందుపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరింది.

# రాష్ట్రంలో పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు



రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 7

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అచ్చన్నపేట గ్రామంలో తనకున్న ఎకరం పొలంలో వ్యవసాయం చేస్తున్న మొగిలి లక్ష్మణ్(45) అనే రైతు రెండు బోర్లు వేసినా నీళ్లు పడకపోవడం, ముగ్గురు కూతుళ్ల పోషణ భారంగా అవ్వడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు లక్ష్మణ్ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం శివారులోని పీక్లా తండాలో3 ఎకరాలు సాగు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న గూగులోత్ భాస్కర్(40) అనే రైతు గత కొంత కాలంగా పంట దిగుబడి సరిగ్గా లేక, కుటుంబ భారం ఎక్కువయ్యి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న రైతు భాస్కర్ హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో తనకున్న ఎకరంతో పాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు

చేస్తున్న నాలికె అనిల్(29) అనే యువరైతు వరుసగా కురిసిన వర్షాలకు పంట పూర్తిగా దెబ్బతినడంతో, పెట్టుబడికి చేసిన అప్పు తీర్చే మార్గం లేక గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు అనిల్.

## వైభవంగా 'పైడితల్లి' సిరిమానోత్సవం

విజయనగరం ప్రతినిధి : ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన విజయనగరం పైడితల్లమ్మ వారి సిరిమానోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కావాల్సిన ఈ ఉత్సవం వర్షం కారణంగా ఆలస్యంగా 4.15 గంటలకు ప్రారంభమైంది. అమ్మవారికి ప్రతిరూపంగా భావించే పూజారి బంటుపల్లి వెంకటరావు సిరిమానును అధిరోహించారు. సిరిమానుకు ముందు భాగంలో సంప్రదాయంగా పాలధార, అంజలి రథం, తెల్ల ఏనుగు, జాలరి వల సాగాయి. సిరిమాను అమ్మవారి ఆలయం నుంచి కోట గుమ్మం వరకు మూడుసార్లు ఊరేగింది. సిరిమానోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలలతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది తరలివచ్చారు.

## మక్తల్ లో తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల సమావేశం

మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో భేటీ అయినా బీసీ నేతలు



నివాస్.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.సమావేశంలో పాల్గొననున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,ఎంపీ సురేష్ షెట్కర్,అనిల్ కుమార్ యాదవ్,మాజీ ఎంపీ వి హనుమంతరావు,ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య,రాజ్ ఠాకూర్,హైదరాబాద్ గద్వాల విజయలక్ష్మి,కార్పొరేషన్ చైర్మన్లు,ఇతర బీసీ నేతలు రేపు హైకోర్టు లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల పై హైకోర్టులో వేసిన పిటిషన్ పై వాదనలు ఉండడంతో ప్రభుత్వం నుండి హైకోర్టులో బలమైన వాదనలు వినిపించేలా సమావేశం..

# తప్పుడు వార్తలు ప్రచారం చేయడం పద్ధతి కాదు

## స్థానిక సంస్థ ఎన్నికలు రానున్న తరుణం లో చిల్లర వేశాలు వేసే ఇంటి దొంగలు జాగ్రత్త.. జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు

**మంగపేట మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

అక్టోబర్ 07 వ తారీకు నాడు అనగా మంగళవారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా .ఆదేశాల మేరకు, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనల మేరకు, మంగళవారంరోజు మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశానికి ముఖ్య అతిధిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు విచ్చేసి మాట్లాడుతూ.... ఈరోజు డిడి9వార్త పత్రిక లో భరీ తెగిస్తున్న ఆంధ్ర మాఫియా అనే శీర్షిక తో వచ్చిన కదనంలో స్థానిక మంత్రి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు, అదేవిధంగా వారి కుమారుల అండ తో ఇసుకు క్వారీ లో దోపిడీ జరుగుతుంది అనే కథనం పూర్తిగా అవస్తవం అని తెలియజేస్తూ, అదేవిధంగా గత ప్రభుత్వం హయాంలో పట్టా ల్యాండ్ గాని, గిరిజన సోసైటీ ల నుండి కావొచ్చు 25 నుండి 30 వరకు ఇసుక ర్యాంప్ లు నడిచేవి ప్రజా ప్రభుత్వం (కాంగ్రెస్ సర్కార్) ఏర్పాటు జరిగిన తర్వాత కఠిన నిబంధన లతో ఓవర్ లోడ్ కానీ, జిరో దందా లకు చెక్ పెట్టె విధంగా ములుగు జిల్లా లో కేవలం 3 గిరిజన సోసైటీ లు గ్రామ సభ ఆమోదం తో మాత్రమే నిబంధనలతో నడుస్తున్న తరుణం లో వీటికి రాష్ట్ర మంత్రి సీతక్క కి, వారి కుమారులకు ఎటువంటి సంబంధం లేనప్పటికి వారి అసత్య ప్రచారం చేస్తూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికలు రానున్నడం తో కావాలనే కుట్ర పూరితం గా చేయడం పద్ధతి కాదు,మా నాయకురాలు మంత్రి సీతక్క , వారి కుమారులకి ఎం సంబంధం వుంటుంది, ఎవరికీ మామూళ్లు ఇస్తున్నారో ఆధారాలతో రుజువు చేయాలి కావాలనే కొందరు తప్పుడు ప్రకటన లతో ఇసుక అక్రమ రవాణా కు మంత్రుల అండ అని అక్రమ తవ్వకాలకు



మంత్రి కుమారుడు అండని ఇష్టం వచ్చినట్లు తప్పుడు వార్తలు రాసిన స్థానిక డిడి9 వార్త రిపోర్టర్ పై ఆ యాజమాన్యంపై విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంగపేట ఎస్సై కి పిటిషన్ ఇచ్చిన జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు ఈ కార్యక్రమంలో. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, అధ్యక్షులు జాంగం భానుచందర్, ఉపాధ్యక్షులు కురసం రమేష్, ప్రధాన కార్యదర్శి బాడిశ ఆదినారాయణ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పల్లికొండ శ్రీ వర్మ, మండల కోఆర్డినేటర్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు.. ఎడ్ల నరేష్,మద్దెల ప్రవీణ్, రాజు, బిల్పటి నరేష్,మూగల చంటి,బంధు రాము, కాస్పా ముకుందాం, ఐ పి కిరణ్, మల్యాల నరేష్, మురళి, లొంకారాజు,రవీందర్, శేషు,బోడ సతీష్,లాలెందర్ మరియు పాల్గొన్నారు...

## ఏపీ ప్రభుత్వంపై వెంకయ్య నాయుడు ఘాటు వ్యాఖ్యలు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

మహిళలకు ఉచిత బస్సు వల్ల ప్రయోజనం ఏంటని ప్రశ్న.. విద్య, వైద్యంపై ఖర్చు చేయాలి కానీ..ఉచితాలు అలవాటు చేయకూడదు. విద్యతో పేదవాడు సంపన్నుడయ్యే అవకాశాలు ఉన్నాయి.. వైద్యం ప్రతి మనిషికి అవసరమైంది ఆర్థిక పరిస్థితిని శ్వేతపత్రం రూపంలో ప్రజలకు తెలపాలి..ఐదేళ్లలో అప్పులు ఎంత చేస్తున్నారు...ఎంత తిరిగి చెల్లిస్తున్నారన్నది ప్రకటించాలి. అసెంబ్లీలో బూతుల సాంప్రదాయానికి తెర వేయాలి.సభలో లేనివారి పట్ల అమర్యాదగా వ్యవహరించకూడదు

## ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

పెదనందిపాడు పల్నాడు జిల్లా : ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ పల్నాడు, గుంటూరు జిల్లాల గౌరవాధ్యక్షులు డి.శివకుమారి, జి.రమణ డిమాండ్ చేశారు. కనీస వేతనం, ఇతర అనేక సమస్యలపై మంగళవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఆశాలు నిరసనలు తెలిపి వైద్యాధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. ఇందులో భాగంగా గుంటూరు జిల్లా పెదనందిపాడు, కాకుమాను పిహెచ్‌సిలు, పల్నాడు జిల్లాలోని నరసరావుపేట మండలం కోటప్పకొండ పిహెచ్‌సి, రొంపిచర్ల, రెడ్డిపాలెం పిహెచ్‌సిల వద్ద నిరసనలు తెలిపి వైద్యాధికారులకు వినతిపత్రాలిచ్చారు. ఈ సందర్భంగా రమణ, శివకుమారి మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశా వర్కర్స్‌గా మార్పు చేయాలని, అప్పటివరకు ఆశాలతో సమానంగా అన్ని రకాల సౌకర్యాలు, వేతనం చెల్లించాలని కోరారు.

# ఢిల్లీలో భారీ ఎన్‌కౌంటర్ లక్ష రూపాయల రివార్డు ఉన్న నేపాలీ గ్యాంగ్‌స్టర్ హతం

**ఢిల్లీ, గురుగ్రామ్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్**
**జోరా తలపై లక్ష రూపాయల రివార్డు ప్రకటించిన పోలీసులు**
**ఇళ్లలో పనివాళ్లను పెట్టి దోపిడీలకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠా**
**డాక్టర్ యోగేష్ చంద్ర హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జోరా**
**పోలీసులపై కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు జరిపిన అధికారులు**




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

పలు ఘోరమైన నేరాలకు పాల్పడుతూ, పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న ఓ నేపాలీ గ్యాంగ్‌స్టర్ ఎట్టకేలకు హతమయ్యాడు. ఢిల్లీ, గురుగ్రామ్ పోలీసులు సోమవారం రాత్రి సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భీమ్ మహాబహదూర్ జోరా (30) అనే మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ప్రాణాలు కోల్పోయాడు. అతడి తలపై పోలీసులు లక్ష రూపాయల రివార్డు ప్రకటించారు. గత రాత్రి నెహ్రూ ప్లేస్ సమీపంలోని ఆస్థా కుంజ్ పార్క్‌లో జోరా తన అనుచరుడితో కలిసి ఉన్నాడన్న పక్కా సమాచారంతో గురుగ్రామ్ క్రైమ్ బ్రాంచ్, ఢిల్లీ పోలీసుల స్పెషల్ బృందాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. పోలీసులను గమనించిన జోరా, వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఒక బుల్లెట్ గురుగ్రామ్ క్రైమ్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నరేంద్ర శర్మ బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్‌కు తగలడంతో ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. లొంగిపోవాలని పోలీసులు పదేపదే హెచ్చరించినా జోరా వినకుండా కాల్పులు కొనసాగించాడు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ గందరగోళంలో జోరా అనుచరుడు చీకట్లో తప్పించుకున్నాడు.

వైద్యుడి హత్య కేసులో ప్రధాన నిందితుడు

జోరా అనేక హత్యలు, దోపిడీలు, దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ముఖ్యంగా 2024 మే నెలలో ఢిల్లీలోని జంగ్‌పురాలో డాక్టర్ యోగేష్ చంద్ర పాల్ (63) హత్య కేసులో ఇతనే ప్రధాన సూత్రధారి. ఆ దోపిడీ యత్నంలో డాక్టర్‌ను దారుణంగా హత్య చేసి 17 నెలలుగా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ కేసులో నలుగురు నిందితులను పోలీసులు ఇదివరకే అరెస్ట్ చేశారు. ఇటీవల గురుగ్రామ్‌లో ఓ బీజేపీ నేత ఇంట్లో జరిగిన రూ. 20 లక్షల దొంగతనం కేసులో కూడా జోరా ప్రమేయం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

పనివాళ్ల రూపంలో దోపిడీలు

జోరా నేపాల్ కేంద్రంగా ఓ పెద్ద అంతర్జాతీయ దొంగల ముఠాను నడుపుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ముఠా సభ్యులు నకిలీ ఆధార్ కార్డులతో ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి పెద్ద నగరాల్లోని సంపన్నుల ఇళ్లలో పనివాళ్లుగా చేరతారు. యజమానుల నమ్మకం చూరగొన్న తర్వాత, వారికి మత్తుమందు ఇచ్చి లేదా బంధించి ఇళ్లలోని నగదు, బంగారం, విలువైన వస్తువులతో నేపాల్‌కు పారిపోవడం వీరి పద్ధతి. ఘటనా స్థలం నుంచి ఒక ఆటోమేటిక్ పిస్టల్, బుల్లెట్లు, దొంగతనానికి ఉపయోగించే పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ, గురుగ్రామ్ పోలీసుల మధ్య బలమైన సమన్వయం వల్లే ఈ ఆపరేషన్ విజయవంతమైందని ఉన్నతాధికారులు తెలిపారు.

## ప్రజల్లోకి వెళ్లడం తప్ప మరో మార్గం లేదు మావోయిస్టు నేత మల్లోజుల మరో సంచలన లేఖ

**మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల మరో లేఖ**
**విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించాలంటే ప్రజల్లోకి వెళ్లడమే ఉత్తమ మార్గం**
**తోటి మావోయిస్టులకు సోనూ లేఖ**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

దేశంలో ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన మావోయిజం, ఇప్పుడు పూర్తిగా అంతరించిపోయే స్థితికి చేరుకుంది ఆపరేషన్ కగార్ తో 2026 నాటికి పూర్తిస్థాయిలో నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే ఆ ఆపరేషన్ లో భాగంగానే దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ మహా మహా నేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి దీంతో పార్టీ దేశంలో బలహీనపడిందనే చెప్పాలి ఈ క్రమంలో ఆ పార్టీ నుంచి ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు ఆ సమయంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ ఏ సోను రాసిన లేఖ సంచలనం సృష్టించిందిఆయుధాలు వదిలేసి శాంతి చర్చలకు వెళ్లాలని సూచించారు అయితే మిగతా అగ్రనేతలైన హిడ్మా, దేవ్జీ దీన్ని వ్యతిరేకించిన సంగతి తెలిసిందే ఈ క్రమంలో దీనికి ప్రతిగా వేణుగోపాల్ 22 పేజీల సుదీర్ఘ లేఖను సోమవారం విడుదల చేశారు విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదని ఆయన లేఖలో తెలిపారు

ఇందుకు సంబంధించిన వివరాలు ఆయన మాటల్లోనే...

ఇంతకాలం పార్టీ చేసిన తప్పులకు, ఉద్యమం ఓడిపోకుండా కాపాడలేకపోయినందుకు బాధ్యత వహిస్తూ పొలిట్ బ్యూరో సభ్యుడిగా క్షమాపణ కోరుతున్నానని అన్నారు

ఇంత నష్టానికి, ఇన్ని బలిదానాలకు దారి తీసిన విప్లవోద్యమ బాధ్యతల్లో కొనసాగడానికి ఇక ఎంత మాత్రం అర్హుడిని కాదని భావిస్తున్నానని పేర్కొన్నారు

ప్రస్తుతం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఇలాంటి నిర్ణయం సరైంది కాదని భావించవచ్చని, కానీ పరిస్థితులు దీన్ని అనివార్యంగా చేశాయని, వందల మంది మావోయిస్టులను కోల్పోతున్న పరిస్థితుల్లో పార్టీ పిడివాద, అతివాద విధానాల నుంచి మిగిలిన వారినైనా కాపాడుకోవాలని సూచించారు 28 ఏళ్లు కేంద్ర కమిటీ, 18 ఏళ్లు పొలిట్ బ్యూరో సభ్యుడిగా పార్టీలో



ఎన్నో లోపాలను గమనించానన్నారు 1998 నుంచి ఉమ్మడి ఏపీలో దెబ్బతింటూ వచ్చామని అన్నారు 2003 లో ఉత్తర తెలంగాణ నుంచి బలగాలను దండకారణ్యానికి తరలించామని చెప్పారు 2005 నాటికి ఏపీలో పార్టీ పూర్తిగా దెబ్బతిన్నదని ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి తప్పులు సరిదిద్దుకోవాలంటే ప్రజల మధ్యకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు ఇప్పుడు ఉద్యమాన్ని కాపాడుకోవడం, కేడర్ ను రక్షించుకోవడం కావాలన్నారు అనవసర త్యాగాలకు అంతం పలుకుతూ, నూతన పద్ధతుల్లో పురోగమిస్తే అంతిమ విజయం ప్రజలదేనని స్పష్టం చేశారు ఈ లేఖ పూర్తిగా చదివి, సహచరులతో చర్చించి, తగు నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నా అంటూ తన తోటి మావోయిస్టు నాయకులకు వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు మన బలాన్ని ఎక్కువగా, ప్రత్యర్థి బలాన్ని తక్కువగా అంచనా వేయడం తప్పుడు నిర్ణయం పార్టీ బేస్ క్యాంపులు ఏర్పాటు చేసుకోవాలన్న ఉద్దేశంతో ఆదివాసీ రైతులకు ప్రభుత్వాలు ఇచ్చే భూమి పట్టాలను సైతం వద్దన్నాం దీనికి ప్రతిగా జనతన సర్కారే పట్టాలు ఇస్తోందని చెప్పాం కానీ ఆ పట్టాలకు విలువ లేదని, రైతుల అవసరాలు తీర్చలేవని కేంద్ర కమిటీ గ్రహించలేకపోయింది చివరకు ప్రజలు ఆధార్ కార్డులు తెచ్చుకోవడాన్నీ వ్యతిరేకించాం జనతన సర్కారు బడుల్లో చదువులకు కూడా విలువ లేకుండా పోయింది

## బీసీ బిల్లుపై ముఖ్య నేతలతో సీఎం రేవంత్ కీలక మీటింగ్.




**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 7 బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీసీలకు రిజర్వేషన్ కల్పించే అంశంపై అడుగడుగునా జాగ్రత్తలు చేపడుతున్న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు, హైకోర్టులోను కేసు గెలిచేందుకు తన సర్వశక్తులు ఒడ్డుతోంది. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సీరియస్ గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం గంటగంటకు పరిస్థితిని అంచనా వేస్తూ ముందుకు వెళుతుంది.

సీఎం కీలక మీటింగ్

అక్టోబర్ 8న హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసు విచారణ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహం, చేపట్టాల్సిన చర్యలు తదితర అనుబంధ అంశాలను చర్చించేందుకు ఏకైక ఎజెండాతో అక్టోబర్ 7న సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 6న సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింగ్వి, సిద్ధార్థ దవే లు వాదనలు వినిపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టులో కూడా బీసీ రిజర్వేషన్ల కేసులో అక్టోబర్ 8న వాదనలు వినిపించాల్సిందిగా అభిషేక్ సింగ్వీని సీఎం రేవంత్ కోరారు.

సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు హైకోర్టులో అక్టోబర్ 8న కేసు విచారణ నేపథ్యంలో స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని అభిషేక్ సింగ్వీని సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రుల బృందం ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో రేపు హైకోర్టులో ప్రభుత్వం తరపున అభిషేక్ సింగ్వీ వాదనలు వినిపించనున్నారు.

# గృహప్రవేశ వేడుకల్లో విషాదం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

డెకరేషన్ లైట్ల వైర్లు తగిలి కరెంట్ షాక్‌తో 8 ఏళ్ల బాలిక మృతి హైదరాబాద్ – అమీర్‌పేట్ పరిధిలోని సనత్‌నగర్ ఉదయ నగర్ కాలనీలో జరిగిన నూతన గృహప్రవేశ వేడుకల్లో బిల్డింగ్ మీద ఆడుకుంటున్న శ్రీరాములు కూతురు మేఘన(8) అనే బాలిక ఈ క్రమంలో డెకరేషన్ లైట్ల వైర్లు తగిలి కరెంట్ షాక్‌కు గురైన బాలిక చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందిందని నిర్ధారించిన వైద్యులు

# ఇకపై ఆధార్ ఉంటేనే 'ట్రైన్ టికెట్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

రైల్వే టికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, ప్రయాణికుల సౌకర్యాన్ని పెంపొందించేందుకు రైల్వే శాఖ కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. అక్టోబర్ 1 నుంచి వచ్చిన నిబంధనల ప్రకారం.. ఇకపై ఐఆర్‌సీటీసీ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా టికెట్ బుక్ చేసుకోవాలంటే, ఆ ఖాతాకు ఉన్న మొబైల్ నంబరు ఆధార్‌తో లింక్ అయి ఉండాలి. లింక్ చేసిన ప్రయాణికులు ఉదయం 8 గంటలకు రిజర్వేషన్ టికెట్లు పొందగలరు, లింక్ కానివారు 8.15 గంటల తరువాత మాత్రమే బుక్ చేసుకోవచ్చుది

# నల్గొండలో ఇంటర్ విద్యార్థిని రేప్ అండ్ మర్డర్




**నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

ప్రేమ పేరుతో మైనర్ విద్యార్థినిని స్నేహితుడి రూంకి తీసుకెళ్లి అత్యాచారం చేసి, హత్య చేసిన ప్రియుడు ట్రాక్టర్ డ్రైవర్ కృష్ణ గౌడ్ పట్టణంలోని డైట్ కాలేజ్ సమీపంలో ఘటన ఆరు నెలల ప్రేమ బంధం చివరికి విషాదాంతం నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న పోలీసులు

# మోహన్‌లాల్‌కు మరో అరుదైన గౌరవం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్‌కు మరో అరుదైన గౌరవం లభించింది. భారత సైన్యాధిపతి ఉపేంద్ర ద్వివేది చేతుల మీదుగా "సీఓఏఎస్ కమెండేషన్" అవార్డును అందుకున్నారు. టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్‌గా ఉన్న ఆయన, ఆర్మీ సామర్థ్యాన్ని పెంచడంపై చర్చించినట్లు తెలిపారు. దేశభక్తి విలువలను సినిమాల ద్వారా ప్రోత్సహించినందుకు ఈ గుర్తింపు దక్కింది

# అన్నమయ్య జిల్లా మొలకలచెరువులో మరో నకిలీ మద్యం డంప్ సీజ్



**అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

రూ. 1.75 కోట్ల నకిలీ మద్యం డంప్ పట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే 24 గంటలు తిరగకముందే మరో నకిలీ మద్యం డంపును మొలకలచెరువు ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేయడం తీవ్ర చర్చనీయాంశం

# బాలికపై సామూహిక అత్యాచారం?



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7**

నల్లగొండ పట్టణంలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన కలకలం రేపింది. ఆమె ప్రియుడు, ట్రాక్టర్ డ్రైవర్ గడ్డం కృష్ణ, బాలికను స్నేహితుడి గదికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు సమాచారం. షాక్, తీవ్ర రక్తస్రావంతో బాలిక మరణించినట్లు తెలుస్తోంది. నిందితుడు పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలికపై సామూహిక అత్యాచారం జరిగినట్లు అనుమానిస్తున్నారు

# ఒక్క జత కొనిస్తే బంగారు కుటుంబాలే..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సత్తెనపల్లి : చేనేత రంగాన్ని పరిరక్షించాలని పాలకులకు చిత్తశుద్ధి ఉంటే దేశంలో ప్రతి ఒక్కరితో ఒక జత చేనేత బట్టలు కొనిపించేటట్లు చేయాలని, అప్పుడు చేనేత కుటుంబాలన్నీ బంగారు కుటుంబాలవుతాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. పట్టణంలోని పోలా రామాంజనేయులు నగర్, జేఎన్ శేషయ్య ప్రాంగణం (పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం)లో రెండ్రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా ముగింపు రోజైన మంగళవారం రమాదేవి సౌహార్ధ సందేశమిచ్చారు. చేనేత కుటుంబాల్లోని చదువుకున్న పిల్లలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేక భవన నిర్మాణ కార్మికుల గాను, ఇతర వృత్తుల్లో పనిచేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి కనీసం నిరుద్యోగ భృతైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పి4 పథకం ద్వారా పేదరికంలో ఉన్న ఏ ఒక్క చేనేత కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించి మార్గదర్శకులకు అప్పగించినట్లు కనిపించలేదన్నారు. చేనేత వృత్తిలో పనిచేస్తున్న మహిళలకు వచ్చే రూ.వంద ఆదాయంతో ఎలా బతకగలరని ప్రశ్నించారు. ఇటీవల చేనేత కార్మికులంతా మంత్రి లోకేష్‌ను కలసి 11 రకాల రిజర్వేషన్లు అమలుపై కోరగా దీని అమలు ఎవరివల్లా కాదంటూ మంత్రి మాట్లాడ్డం సిగ్గుచేటని విమర్శించారు. చేనేత వస్త్రాలు ఆరోగ్యవంతమైనవని, మానవ శ్రమతో తయారయ్యేవి కాబట్టి ఎక్కువ ధర ఉంటాయని చెప్పారు. పెట్టుబడిదారుల పరిశ్రమలో తయారైన బట్టను మార్కెట్లో చేనేత వస్త్రంగా అమ్ముతూ రూ.వేలకోట్లు కొల్లగొడుతున్నారని, దీంతో చేనేత రంగం ధ్వంసమవుతోందని ఆవేదన వెలిబుచ్చారు. అటువంటి వారిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడానికి సిద్ధపడటం లేదన్నారు. పత్తి మీద, నూలుపై, రంగులపై, రసాయనాలపై, తయారైన బట్టపై ఉన్న జీఎస్టీని పూర్తిగా రద్దు చేస్తే చేనేత రంగం బతుకుతుందన్నారు. జీఎస్టీ తగ్గించామంటూ ప్రచారం చేసుకోవటానికి కర్నూలు జిల్లాకు ప్రధాని రాబోతున్నారని, ఆ సందర్భంగా చేనేతపై జీఎస్టీని రద్దు చేయాలని చేనేత కార్మికులంతా కోరాలని పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్‌పై చంద్రబాబు చూపు!

## అభ్యర్థిని నిలబెట్టాలా? వద్దా? రేసులో నందమూరి సుహాసిని?




హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 7 తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రస్తుతం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉండవల్లిలో తన నివాసంలో తెలంగాణ టీడీపీ ముఖ్య నేతలు అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులుతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వ్యూహంపై, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కసరత్తుపైనా చర్చించినట్లు సమాచారం. ఈ ఉప ఎన్నికకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నందమూరి సుహాసిని పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. అయితే ఆ పార్టీ గెలిచే అవకాశాలు లేకపోయినప్పటికీ తెలంగాణలో తమ ఉనికిని చాటుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఈ స్థానంలో కమ్మ సామాజిక వర్గ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. ఆ పార్టీ సానుభూతిపరులు చాలామంది ఉన్నారు. ఒకవేళ చంద్రబాబు అభ్యర్థిని నిలబెట్టే పరిస్థితి ఏర్పడితే... అది చివరకు తన శిష్యుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే అనుకూలించే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జూబ్లీహిల్స్ బైపోల్ కాంగ్రెస్ అభ్యర్థి ఖరారు?

## రేసు నుంచి తప్పుకున్న బొంతు రామ్మోహన్

## కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ కు లైన్ క్లియర్!

## త్వరలోనే నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించే ఛాన్స్




**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 7 హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికను అధికార కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇక్కడ ఎలాగైనా గెలవాలని పట్టుదలగా ఉంది. ఈ క్రమంలో అభ్యర్థి ఎంపికపై వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. గెలుపు అవకాశాలు ఉన్న వారికే టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఇక జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి విషయానికి వస్తే తాజాగా బిగ్ అప్ డేట్ వచ్చింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ కు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది.

ఈరోజు నిర్వహించిన జూమ్ మీటింగ్ లో నవీన్ వైపు సీఎం రేవంత్ రెడ్డి మొగ్గు చూపారట. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసు నుంచి తాను తప్పుకున్నట్లు ప్రకటించారు బొంతు రామ్మోహన్. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని, ఉప ఎన్నికలో పార్టీ గెలుపు కోసం పనిచేస్తానని ప్రకటించారు బొంతు రామ్మోహన్.

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి రేసులో నిన్నటివరకు గట్టి పోటీ ఇచ్చిన బొంతు రామ్మోహన్.. రేసు నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. దీంత నవీన్ యాదవ్ కు టికెట్ ఓకే అయినట్లు తెలుస్తోంది. త్వరలోనే నవీన్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించే ఛాన్స్ ఉంది.

టికెట్ రేసులో ఉన్న నేతలు ఒక్కొక్కరు ఎలిమినేట్ అవుతూ వచ్చారు. సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన జూమ్ మీటింగ్ లో ఈ అంశానికి సంబంధించి మరింత క్లారిటీ వచ్చినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ పూర్తిగా నవీన్ యాదవ్ వైపు మొగ్గుచూపినట్లు సమాచారం. ఇప్పటివరకు బొంతు రామ్మోహన్ పేరు బాగా వినిపించింది. టికెట్ కోసం ఆయన గట్టిగానే ఫైట్ చేశారు.

సడెన్ గా రేసు నుంచి ఆయన విత్ డ్రా అయ్యారు. అభ్యర్థి రేసులో నేను లేను, టికెట్ కూడా అడగటం లేదు, హైకమాండ్ ఎవరికి టికెట్ ఇచ్చినా వారి విజయం కోసం కృషి చేస్తానన్నారు. బొంతు రామ్మోహన్ ప్రకటనతో దాదాపుగా నవీన్ యాదవ్ కు లైన్ క్లియర్ అయ్యింది. మొదటి నుంచి కూడా సీఎం రేవంత్ రెడ్డి నవీన్ యాదవ్ వైపే మొగ్గుచూపినట్లుగా పార్టీలో ఇంటర్నల్ చర్చ. ఇంఛార్జ్ మంత్రులు కూడా నవీన్ యాదవ్ వైపే మొగ్గుచూపినట్లుగా సమాచారం.

# రాజస్థాన్‌లో ఘోరం



జైపూర్ : రాజస్థాన్‌లో ఘోరం జరిగింది. జైపూర్‌లోని అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి అయిన సవారు మాన్‌సింగ్ (ఎస్ఎంఎస్) ఆస్పత్రిలోని ట్రామా సెంటర్ ఐసియులో పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో ముగ్గురు మహిళలుసహా ఎనిమిది మంది రోగులు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా వుంది. ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. రాత్రి 11.20గంటల సమయంలో ఐసియులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఐసియు వార్డులోని స్టోర్ రూమ్‌లో షార్ట్ సర్క్యూట్ ఈ దుర్ఘటనకు కారణమై వుంటుందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ స్టోర్ రూమ్‌లో కాగితాలు, వైద్య సామాగ్రి, బ్లడ్ శాంపుల్స్ ట్యూబులు వున్నాయి. ఒక్కసారిగా పెద్దఎత్తున లేచిన మంటలు క్షణాల్లో వార్డును చుట్టుముట్టేశాయి. దాంతో ఆ వార్డంతా పొగ కమ్ముకుంది. రోగులు భయకంపితులయ్యారు. ఈ సంఘటన చోటు చేసుకున్న సమయంలో ఐసియులో, సెమీ ఐసియులో 18మంది రోగులు వున్నారు. అందులో 11మంది ఒకే వార్డులో వున్నారు. అక్కడే మంటలు తలెత్తాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక దళ అధికారులు వచ్చినా అగ్నికీలలు, దట్టమైన పొగ సహాయక చర్యలకు ఆటంకం కలిగించాయి. కుటుంబ సభ్యులు, ఆస్పత్రి సిబ్బంది సహాయంతో కిటికీలు, తలుపులు బద్దలు కొట్టి చాలామంది రోగులను కాపాడారు. వీధిలో పరిచిన పరుపులపై వెంటనే రోగులను పడుకోబెట్టి, వారికి ఫస్ట్ ఎయిడ్‌గా ఆక్సిజన్‌ను అందించారు. ఈ ఘటనతో ఆస్పత్రిలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఐసియులో విషమంగా వున్న రోగు లను తరలించడానికి సిబ్బంది చాలా శ్రమపడాల్సి వచ్చింది. మంటలను అదుపు చేయడానికి గంటన్నర పట్టింది. ట్రామా సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ అనురాగ్ థకడ్ మాట్లాడుతూ, ఆరుగురు రోగులు మంటల్లో చిక్కుకుపోయారని తెలిపారు.

ఆస్పత్రి భద్రతా ఏర్పాట్లపై అనుమానాలు

ఈ సంఘటనతో ఆస్పత్రిలోని భద్రతా ఏర్పాట్లుపై తీవ్రమైన సందేహాలు, ప్రశ్నలు తలెత్తుతు న్నాయి. మంటలు వచ్చిన వెంటనే ఫైర్ అలారమ్ వ్యవస్థ సరిగా పనిచేయలేదని అక్కడి వారు చెబుతు న్నారు. పైగా ఆక్సిజన్ లైన్‌ను అనుసంధానించడంలో కూడా జాప్యం జరిగింది. తగిన మొత్తంలో అగ్నిమాపక పరికరాలు లేకపోవడంతో మంటలు త్వరిత గతిన వ్యాప్తిచెందడానికి కారణమైంది.

కుటుంబాల ధర్నా

ఈ ప్రమాదం పట్ల రోగుల కుటుంబాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఆస్పత్రి వెలుపల ధర్నా కూడా నిర్వహించారు. పాలనా యంత్రాంగం నిర్లక్ష్యం వల్లే ఇదంతా జరిగిందని వారు విమర్శించారు.

ముఖ్యమంత్రి విచారం.. ఉన్నత స్థాయి దర్యాప్తు కమిటీకి ఆదేశాలు

ప్రమాదం గురించి తెలిసిన వెంటనే అర్ధరాత్రి దాటిన తర్వాత ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ఆస్పత్రికి చేరుకుని పరిస్థితులను సమీక్షించారు. గాయపడిన వారికి తక్షణమే చికిత్స అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇది చాలా విషాదకరమైన, ఆందోళన కలిగించిన సంఘటన అని సిఎం అభివర్ణించారు. ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.